# అతను

**- మంజరి**


రిక్షావాడికి డబ్బులిచ్చి వడివడిగా కొట్టుకుంటున్న గుండెల్ని చిక్కబట్టుకుని లోపలికి  అడుగేశాను. ఎదురుగా కుర్చీలో కూర్చుని అతను కన్పించాడు. నిజానికి అతణ్ణి అక్కడ చూసి నేను ఆశ్చర్యపోవాలి. కాని మనసులోని ఆతృత వల్ల దృష్టి ప్రక్కకు మళ్ళించాను.

గుమ్మానికి ఎడమవైపు మంచం మీద అచేతనంగా పడున్న ఓ స్త్రీ మూర్తిని గమనించాము. మంచం వద్ద ఇద్దరు  వయసుమళ్ళిన ఆడవాళ్ళున్నారు. స్టాండ్‌కి సెలైన్ బాటిల్ ఒకటి వ్రేలాడుతోంది. బాటిల్ మంచి జారుతున్న సెలైన్ ప్లాస్టిక్ గొట్టం ద్వారా వరాల్లోకి ప్రవేశిస్తోంది.

గబగబా మంచాన్ని సమీపించాము.

కాంతి లేని మొహం వ్యాధి తీవ్రతను సూచిస్తోంటే, దానిని నిర్ధారిస్తూ గుండెలు బలహీనంగా కొట్టుకుంటున్నాయి. జన్మనిచ్చిన తల్లిని ఆ స్థితిలో చూసి నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అప్రయత్నంగా బ్యాగ్ క్రిందపెట్టి అమ్మ నుదిటిపై చేయి వేసి–

"అమ్మా.." అని పిలిచాను.




"రెండు రోజుల నుంచి మూసిన కన్ను తెరవలేదు బాబూ.." అంటూ స్టూలు మీద కూర్చున్న ఒకావిడ లేచి ప్రక్కకి తొలగింది. బహుశః అమ్మను ఆస్పత్రిలో చేర్చడానికి సాయంగా వచ్చి వుంటుంది కాబోలు.

ఆ స్టూలు మీద నిస్సత్తువగా చతికిలబడి నా తల్లి మొహం వైపు దృష్టి నిలిపాను. కళ్ళు గుంటలు పడి, బుగ్గలు లోతుకు పోయాయి. చర్మం మరింతగా ముడతలు పడి, ఎముకలపై తోలు కప్పినట్టుగా వుంది. అరవై సంవత్సరాల వయసులో పీసమంత ఓపిక తగ్గనట్టు తెల్లవారు జామున లేచి ఇంటిపని మొదలుపెట్టేది. స్నానం చేసి ఉతికిన తెల్లచీర కడితే ఆ తల్లిని చూడడానికి రెండు కళ్ళూ సరిపోయేవి కావు. ఇప్పుడు మంచం పైనున్న ఆకారాన్ని చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది.

ఏడవడం చిన్నతనమని భావించి దుఃఖాన్ని గుండెల్లో అణచుకున్నాను. ప్రేమని కొలిచే సాధనం ఎవరైనా తయారు చేస్తే అది కూడా తల్లిపైన నాకున్న ప్రేమని కొలవడానికి సరిపోదని చెప్పడానికి సంకోచించను.

ఆలోచనలు చెదరగొడుతూ మరొకామె మెడికల్ రిపోర్ట్లు ఇచ్చి చెప్పింది.



## నిద్ర పోయే హీరోయిన్లు

ఎప్పుడైనా ఇంటర్వ్యూలో ఏ హీరోయిన్ని అయినా సెలవు రోజు ఏం చేస్తారని అడిగితే వెంటనే వచ్చే సమాధానం చక్కగా నిద్రపోతాం అని. అంటే మిగిలిన రోజుల్లో- 'అసలు నిద్ర పోరని కాదు గానీ, షూటింగ్ ఉన్న రోజుల్లో పైకి తెలీక పోయినా లోపల ఉండే కొద్ది పాటి టెన్షన్ వల్ల రెస్ట్‌లెస్‌గా అన్పిస్తుంది. అదే షూటింగ్ లేదంటే పూర్తిగా రిలాక్స్‌డ్‌గా ఉంటుంది' అంటున్నారు సౌందర్య, మీనా, రాశి, మహేశ్వరి.



"ముందు జ్వరం వచ్చింది బాబూ! మాత్రలు వేసినా తగ్గలేదు. తెలివి తప్పి పడిపోతే ఆస్పత్రికి తీసుకొచ్చి జాయిన్ చేశాం. బ్రతకడం కష్టమని డాక్టర్ చెప్పాడు..".

ఆ వార్త కలిగించిన షాక్ నుంచి తేరుకోవడానికి నాకు రెండు క్షణాలు పట్టింది. రిపోర్ట్స్ వంక చూశాను. అందులోని గణాంకాలు పరిస్థితి విషమించిందని సూచిస్తున్నాయి.

వాటిని తిరిగి ఆమెకి ఇచ్చివేశాను.

ఆఫీసు పనిమీద చెన్నయ్ వెడితే అక్కడికి ఫోన్ మెస్సేజ్ వచ్చింది. అప్పటికప్పుడు బయలుదేరాను. నేను పుట్టిన సంవత్సరం లోపే నాన్న పోయారు. చాలీ చాలని పెన్షన్ డబ్బుతో మమ్మల్ని కష్టపడి పెంచింది అమ్మ. పదిహేను సంవత్సరాల వయసు వచ్చిన తరువాత మాత్రమే అమ్మ లేకుండా స్నానం చేయడం నేర్చుకున్నాను. బడికి వచ్చి అన్నం తినిపిస్తుంటే, పిల్లలు నన్ను వెక్కిరించేవారు. అయినా కూడా అమ్మ పెట్టకపోతే తినేవాడిని కాను. నాకోసం తొందరగా పనులు ముగించి ఇంటికి తాళం పెట్టి బడికి వచ్చేది. తల్లి ప్రేమ సంపూర్ణంగా చూరగొన్న అదృష్టవంతుడిని నేను.

ఏదో అలికిడయితే తలతిప్పి చూశాను.

గబగబా లోపలికి వస్తోంది అక్కయ్య, ఆమె వెనుక బావ. చివరగా వాళ్ళ పిల్లలు వచ్చారు. అతను ఎప్పుడు కుర్చీ నుంచి లేచాడో నేను గమనించలేదు. బావగారు ఆ కుర్చీలో కూర్చోవడం మాత్రం గమనించాను.

"ఎలా వుంది?" అక్కయ్య అతణ్ణి అడిగింది.

"చేయి దాటిపోయింది.." విచారంగా అన్నాడతడు.

అక్కయ్య మంచం దగ్గరికి రావడంతో నేను లేచి నిలబడ్డాను.

"అమ్మా.." ముందుకి వంగి ఆర్ద్రంగా పిలిచింది అక్కయ్య.

నాలుగైదు సార్లు పిలిచి అమ్మ పలక్కపోవడంతో అక్కయ్య కళ్ళల్లో నీళ్ళు నిండాయి. అక్కడ అచ్చం తండ్రి పోలిక అని అమ్మ చెప్పేది. అక్కయ్య కన్నీళ్ళు పెట్టుకుంటుంటే అప్రయత్నంగా నా కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి. ఆమె తలతిప్పి అతని వైపు బేలగా చూసింది. అతను చప్పున మంచం వద్దకు వచ్చాడు. కుడిచేత్తో అమ్మ బుగ్గని తట్టాడు.

"అమ్మా! నిన్ను చూడాలని సావిత్రి, శేఖర్ వచ్చారు. ఒక్కసారి కళ్ళు తెరిచి చూడు" అన్నాడు.

తల తిప్పకోబోయిన నేను ఆపని మాని నిటారుగా అయ్యాను. నాకు తెలీకుండానే ఊపిరి బిగబట్టాను.

మమ్మల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తూ అమ్మ కనురెప్పలు కొద్దిగా కదిలాయి. ఏవో లోకాల్లో విహరిస్తున్న తనని అతని గొంతు పిలుచుకొచ్చినట్టు నెమ్మదిగా కళ్ళు తెరుచుకున్నాయి. చుట్టూ నిలబడినవారిని పరికించి చూసి అతని మీద దృష్టి నిలిపి,

"నాకేమయిందిరా?" బలహీనంగా ప్రశ్నించింది.

"పచ్చ కామెర్లు" అంటూ చెప్పబోతున్న స్త్రీ, అతను చురుగ్గా చూడడంతో మాటలు చప్పున ఆపేసింది.

అదే చూపు.

ఇరవై సంవత్సరాల క్రితం మార్నింగ్ షోకి వెళ్ళొచ్చి సెంటర్‌లో నిలబడితే, స్నేహితులున్నారని కూడా చూడకుండా నా చెంప పగలగొట్టి అతను చూసిన చూపు..అది కళ్ళల్లోంచి దూసుకెళ్ళి మెదడును నిర్వీర్యం చేసింది.

ఎలా మర్చిపోగలను?

"కళ్ళు పచ్చగా వున్నాయా?" అమ్మ అడిగింది.

"లేవు" చెప్పాడతను.

ఆ సమాధానం తృప్తి కలిగించినట్టు మరోమారు మా వైపు చూసి అలసటగా కళ్ళు మూసుకుంది అమ్మ. నన్ను గుర్తుపట్టిందో లేదో అర్థం కాలేదు. అయినా కళ్ళు తెరిచి రెండు మాటలు మాట్లాడేసరికి ఆందోళన కొద్దిగా తగ్గింది.



నెలరోజుల వరకూ అమ్మ నాతోనే వుండేది. రెండు కత్తులు ఒకే ఒరలో ఇమడవన్నట్టు అత్తాకోడళ్ళు తరచూ కలహించుకునేవాళ్ళు. తను జాగ్రత్తగా ఎంపిక చేసిన అమ్మాయి. కట్నం తక్కువైనప్పుడు కూడా గొడవ చేయకుండా పెళ్ళి జరిపిస్తే- ఆపిల్ల తన మీద తిరగబడేసరికి అమ్మ సహించలేకపోయింది. తన మొగుడు తెచ్చింది తింటూ, ప్రతి విషయంలోనూ తల దూర్చి సలహాలివ్వడం నా భార్యకి నచ్చలేదు. అందువల్ల ఇంట్లో నాకు మనశ్శాంతి లేకుండా పోయింది. ఒకసారి నా భార్యతో గొడవ పడి ఎంత బ్రతిమాలినా వినకుండా బయలుదేరి బంధువుల ఇంటికి వచ్చేసింది. జన్మనిచ్చి పాతిక సంవత్సరాలు పెంచిన తల్లి, జీవితం పంచుకుని చివరివరకూ కలసి బ్రతకాల్సిన భార్య- ఎవరి తరవున మాట్లాడను?

ఆలోచనలను త్రంచేస్తూ అతని గొంతు విన్పించింది.

"నువ్వు రారా.. డాక్టర్‌ని కలుద్దాం.."

అతనితో వెళ్ళడానికే ఇష్టం లేకపోయినా, అయిష్టత తెలియజేసే సందర్భం అది కాదని మనసు హెచ్చరించడంతో నిశ్శబ్దంగా అనుసరించాను.

"పిల్లలెలా వున్నారు?"

'బాగున్నారు.." ముక్తసరిగా జవాబిచ్చాను.

"ఉత్తరం రాయలేదు, రాయకూడదనుకున్నావా?"

"అబ్బే..తీరిక లేక రాయలేదు." తడబడ్డాను.

అబద్ధం చెప్పడం తప్పని తెలిసినా అతని విషయంలో వెనుకాడను. ఉద్యోగం వచ్చి సంవత్సరం కూడా తిరక్క ముందే, ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్ళిపోయాడు. ఎవరి ప్రమేయం లేకుండా తనకి నచ్చిన పిల్లని పెళ్ళి చేసుకున్నాడు. కులం కాని పిల్లని చేసుకున్నందుకు మంచం పట్టింది అమ్మ. ఆమె బాధ గమనించి అతను వచ్చి స్వార్థపరుడని తీర్మానించుకున్నాను. తన సుఖం తప్ప కుటుంబం

## అబ్బాస్ ఇలా అంటున్నాడు

'ప్రేమ దేశం' సినిమా తర్వాత గబగబా నాలుగు సినిమాల్లో బుక్ అయి తెలుగు తమిళ సినిమాల్ని ఊపేస్తాడని ఊహించిన అబ్బాస్ పెద్దగా ఊపలేకపోయినా స్టేట్‌మెంట్లు సినిమా పూర్తయ్యే వరకూ మరో సినిమా చేయననే పాలసీకి కట్టుబడి నాగార్జునతో అశ్వనీదత్ సినిమా పూర్తి చేశాక ఆలోచిద్దాం అని తిప్పి పంపిస్తున్నాడట.

గురించి పట్టించుకోని మనిషి. నాపెళ్ళి తరువాత ఇప్పుడే అతడిని చూస్తున్నాను. నిజం చెప్పాలంటే అతనితో సంబంధాలు ఎప్పుడో తెగిపోయాయి. నా తల్లి అన్నీ నేర్పింది. ప్రేమించడంతో పాటు ద్వేషించడం కూడా.

ఆలోచనల్లో మునిగిపోయి డాక్టర్ని విష్ చేయలేదు నేను.

"సెరిబ్రల్ మలేరియా వచ్చింది. దాంతో పాటు లివర్ దెబ్బతింది. ఆమె బ్రతకడం కష్టం" చెప్పారు డాక్టర్.

"మీరు అలా అనకండి. నిన్నటి కంటే ఈరోజు పేషెంటు పరిస్థితి మెరుగైంది. నన్ను గుర్తుపట్టింది" ఆశగా, ప్రాధేయపూర్వకంగా అన్నాడతను.

డాక్టర్ నిట్టూర్చాడు.

"కోలుకుంటున్నట్టు కనిపించినా అది తాత్కాలికం. ఆమెకు వచ్చిన వ్యాధులు చాలా తీవ్రమైనవి. మీకు సంతోషం కలిగించడానికి అబద్ధం చెప్పగలను. అందువల్ల ఏమాత్రం మేలు జరగదు".

## సల్మాన్ పాట్లు

ఇండస్ట్రీ కొచ్చినప్పటినుంచి సంజయ్ దత్ మంచి మిత్రునిగా ఉన్న సల్మాన్ ఖాన్, చాలా విషయాల్లో తనకీ సంజయ్ దత్‌కి పోలికలున్నాయంటాడు. అదే నిజమై ఇప్పుడు పోలీసు కేసుల్లోనూ, జైలుకు వెళ్ళడంలోనూ కూడా మిత్రుని అడుగు జాడల్లో నడుస్తున్నట్లున్నాడు. అయినా చక్కటి ఆడపిల్లల క్రేజ్‌ని చూసి సరదా పడకుండా సృష్టిలో అందమైన లేడిల్ని చంపే సరదా ఏమిటో?

అతను రెండు క్షణాలు మౌనం వహించాడు.

"ఈ సమయంలో పేషెంటుని తీసుకెళ్ళడం వల్ల ఏదైనా నష్టం జరుగుతుందంటారా?" అడిగాడు.

"తీసుకెళ్ళవచ్చు" అన్నట్టు తలూపి ఈ మందులే కంటిన్యూ చేయండి అన్నాడు డాక్టర్.

నమస్కారం చేసి బయటకొచ్చాం.

అమ్మ బ్రతకదని డాక్టర్ చెప్పడంతో నా విచారం రెట్టింపయ్యింది. దుఃఖం నా గుండెల్ని పట్టి కుదిపేస్తోంది. అతను మాత్రం భావరహితంగా నడుస్తున్నాడు. మనసులోని భావాలు తెలియనివ్వని అతని తత్వంలో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో విస్మయం చెందాను.

"డాక్టర్ ఏమన్నాడు?" అతృతగా అడిగింది అక్కయ్య.

"బ్రతకదట.."

మా మధ్య నిశ్శబ్దం పేరుకుంది.


మంచం మీద అమ్మ మృత్యువుతో పోరాటం కొనసాగిస్తోంది. ఆమె చావును ఆపే శక్తి మాకెవరికీ లేదు. చనిపోవడానికి సిద్ధంగా వున్న మనిషి దగ్గర చావు కోసం నిరీక్షిస్తూ కూర్చోవడం బాధాకరమైన పని. అందులోనూ ఆ మనిషి కన్నతల్లి అయితే అంత కంటే శిక్ష మరొకటి వుండదు.

ఇంతలో గాలికి క్రిందపడిన మెడికల్ రిపోర్ట్‌లు అందుకున్నాను.

"మా ఫోన్ నెంబర్ ఎలా తెలుసుకున్నావ్?" బావగారు అతన్ని అడిగారు.

"మీకు ఎన్ని సార్లు రింగ్ చేసినా ఎంగేజ్ వచ్చింది. నిన్నంతా చేసీ, చేసీ విసిగిపోయి ఉదయం ఎక్స్ఛేంజీని కాంటాక్ట్ చేసి మారిన నెంబర్ తెలుసుకున్నాను. ఇక్కడికి వచ్చిన శేఖర్‌కి టెలిగ్రాం ఇచ్చాను. అప్పటికే వాడి పేరు కలవరిస్తోంది. వాడంటే అమ్మకి ప్రాణం. ఎందుకైనా మంచిదని ఆఫీసుకి ఫోన్ చేస్తే చెన్నయ్ వెళ్ళాడని చెప్పి అక్కడి నెంబర్ ఇచ్చారు" చెప్పాడతను.

తలెత్తి పరిశీలనగా చూసి అతని మొహం పీక్కుపోయి వుండడం గమనించాను. పెరిగిన



గెడ్డంలో తెల్ల వెంట్రుకలు కన్పిస్తున్నాయి. ఐదు సంవత్సరాల క్రితం నా పెళ్ళిలో చూసినప్పటికంటే చిక్కిపోయాడు. కట్నం తీసుకోకూడదని, మనుషుల మధ్య కుల, మతాల భేదాలు అనర్థమని ఆదర్శాలు వల్లించిన మనిషి- మాసిన, తక్కువ రకం దుస్తుల్లో తలమాసిన వాడిలా వున్నాడు.

అక్కయ్యది పెత్తనం చెలాయించే స్వభావం. ఎవరి మాటా లెక్కచేయని ఆమె అతనితో మాత్రం వినయంగా మాట్లాడడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. వాళ్ళంతా నాకు పేరుకు అయినవాళ్ళే. సంబంధాలు నామమాత్రం. అమ్మను ఆదరించడటానికి ముందుకు రాని అతను ముందుగా అక్కడికి రావడం విడ్డూరం. అమ్మ అనారోగ్యం గురించి అతనికెలా తెలిసిందో?

"ఇప్పుడేం చేద్దాం?" అతడిని అడిగింది అక్కయ్య.

అతను మావైపు చూసి చిన్నగా తల పంకించాడు.

"పది రోజుల క్రితం వచ్చినప్పుడు అమ్మ ఆరోగ్యంగానే వుంది. ఇప్పుడామెని ఇలా చూడడం నిజంగా దురదృష్టం. నాకు తెలిసిన డాక్టర్‌కి రిపోర్టులు చూపిస్తే, ఈ డాక్టర్ చెప్పిందే అతనూ చెప్పాడు. అందుచేత మరో ఆస్పత్రికి తీసుకెళ్ళడం వల్ల ప్రయోజనం లేదు".

మేము అతడివైపు చూస్తుండిపోయాం.

"ఆస్పత్రి నుంచి తీసుకుపోదాం. ఈ వైద్యం నా ఇంట్లో చేయిస్తాను. నా దగ్గరకు రమ్మని ఎన్ని సార్లు అడిగినా రాలేదు. ఈ విధంగా ఆలోటు

## అమ్మగా పూజాభట్

*గాలి ఊదిన బుడగలా ఉండే హీరోయిన్ పూజాభట్ సరైన బేరాలు లేక ప్రొడ్యూసర్‌గా మారి దేశం అంతా బాగానే దుమారం లేపింది. ఇప్పుడు తాజాగా ఇంకో విశేషమేమిటంటే 'జఖమ్' అనే సినిమాలో హీరో అజయ్ దేవగన్‌కి తల్లి పాత్ర పోషిస్తోంది. అదేమిటని అడిగితే సినిమాలో అజయ్ పదేళ్ల వయసు వాడిగా ఉన్నప్పుడు మాత్రమే కన్పిస్తాను మరేమీ కంగారు పడకండి అని చెప్తోంది.*



తీరుతుంది. ఒకవేళ మరణిస్తే.." గొంతు పూడుకుపోయి ఆగాడతను.

"నా ఇంట్లో తన ప్రాణాలు వదులుతుంది" అతి కష్టంగా వాక్యం పూర్తి చేశాడు.

మెడికల్ రిపోర్ట్‌ల మీద దృష్టి నిలిపి అనాలోచితంగా వాటిని వెనక్కి తిప్పాము. అక్కడ అతని చిరునామా పెన్సిల్‌తో రాసుంది.

అమ్మని కనిపెట్టుకుని వున్నావిడ అంది "మొన్న ఉదయం స్పృహ పోయింది. సాయంకాలం తెలివి వచ్చినప్పుడు అడిగితే పెద్దకొడుకు చంద్రం అడ్రస్సు చెప్పింది. టెలిగ్రాం ఇచ్చాం.."

ఆ~~ప్పైన~~ నాకు మాటలు వినిపించడం మానే~~శా~~

